ఘనంగా విజయదశమి వేడుకలు

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)

విజయ దశమి పండుగను ప్రజలు అంగరంగవైభవంగా శనివారం జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన పురుషులు, మహిళలు, యువతీయువకులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హైదర్‌నగర్ డివిజన్‌లలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లతో కలిసి విజయదశమి వేడుకల్లో పాల్గొని అమ్మవారి పూజల్లో పాల్గొనాలి. అనంతరం ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో రాత్రి రావణదహనం కార్యక్రమాలు నిర్వహించారు.





విశేష అలంకరణలో దర్శనమిచ్చిన యోగీశ్వరీ దేవి,దుర్గా మాత అమ్మవారు



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, నాయకులు రఘునాథ్‌రెడ్డి, ప్రసాద్, ఎండి ఇబ్రహీం, అనిల్‌రెడ్డి, నరేందర్ తదితరులు



రాయదుర్గం: గచ్చిబౌలి టెలికాంనగర్‌లో ధర్మగారి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు



పేట్‌బషీరాబాద్ విజయదశమి సందర్భంగా దూలపల్లిలో జమ్మి పూజల్లో పాల్గొన్న ప్రజలు



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ముద్దం నర్సింహ్మాయాదవ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్‌యాదవ్ బిక్షపతి, సురేందర్‌నాయుడు.



దుండిగల్: దూలపల్లిలో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు



బాలానగర్ డివిజన్ రాజు కాలనీలోని మహాగౌరీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్, అసోసియేషన్ సభ్యులు



పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి విజయదశమి శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్, మారావు తదితరులు



కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని 'ఆంధ్రజ్యోతి' ప్రింటింగ్ ప్రెస్‌లో నిర్వహించిన దుర్గమ్మ పూజలో పాల్గొన్న సంస్థ డైరెక్టర్ వేమూరి ఆదిత్యతో సిబ్బంది

- బాలానగర్, ఆంధ్రజ్యోతి





కళాకారుల నృత్య ప్రదర్శన

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ కూచిపూడి నాట్యగురువు అభినయవాణి నృత్యనికేతన్ బాల త్రిపురసుందరి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన సందడిగా సాగింది. అనంతరం అజయ్‌చక్రవర్తి బృందం మహిషాసుర మర్దిని కూచిపూడి నృత్యరూపకం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.



జమ్మిచెట్టుకు పూజల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

వైభవంగా అమ్మవారి రథం ఊరేగింపు

నిజాంపేట్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా కనక దుర్గమ్మ ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అమ్మవారిని రథం ఎక్కించి వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజాంపేట ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని కోరారు. కార్యక్రమంలో కొలన్ నర్సింహారెడ్డి, కొలన్ భద్రారెడ్డి, శ్రీనివాసరావు, సత్యం పంతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

పోరాట యోధుడు ప్రొ.సాయిబాబా

జీడిమెట్ల, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ సాయిబాబా అంగవైకల్యంతో పేద కుటుంబంలో పుట్టి, పేదల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి, రైతు కూలి మహాసభలు నడిపిన గొప్ప పోరాటయోధుడని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, పీఎస్‌ఎం అధ్యక్షుడు బాబు, వెంకట్, ప్రభాకర్, సోమన్న, నారాయణ, దక్షిణామూర్తి, సుధీర్, రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ నిరంకుశ పాలనతోనే సాయిబాబా మృతి

షాపూర్‌నగర్: సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సాయిబాబా చిత్రపటానికి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంజయ్య, సత్యం, స్వాతి, దేవదానం, జాకీర్, శంకర్ పాల్గొన్నారు.

గుడి ముందు మాంసం ముక్క

సోషల్‌మీడియాలో అసత్య ప్రచారం

కుక్క పని అని సీసీ ఫుటేజీల ద్వారా గుర్తించిన పోలీసులు

హైదరాబాద్‌సిటీ: మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో ఓ గుడి ముందు పడి ఉన్న మాంసం ముక్క పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించింది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కుక్క నోటి నుంచి జారిన మాంసంగా గుర్తించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమయం లో కొందరు సోషల్ మీడియాలో ఈ విషయం గురిం చి కల్పిత ప్రచారాలు చేయడం ప్రారంభించారు. శనివారం రాత్రి మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో ఓ గుడి ముందు మాంసం పడి ఉంది. విషయం గుర్తించిన నిర్వాహకులు పోలీసులకు సమాచారమందించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. ఓ వీధికుక్క సమీపంలో ఉన్న చెత్తకుప్ప నుంచి మాంసం వ్యర్థాలను నోట కరుచుకొని వెళ్లే సమయంలో మాంసాన్ని గుడిపక్కన పడేసి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంలో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎవరు కూడా విషయం తెలుసుకోకుండా వక్రీకరించి ప్రసారం చేయవద్దని కోరారు. కల్పిత కథనాలు, అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.







విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న సువర్ణ భారతి ప్రతినిధులు

సువర్ణభారతి ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు

అల్లాపూర్, అక్టోబర్ 13 (ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా 'సువర్ణ భారతి మహోత్సవం'లో భాగంగా చదువులో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు పట్టం కట్టేలా 'విద్యా సహాయక స్కాలర్‌షిప్'లను అందజేస్తున్నట్టు శృంగేరి శారదా శంకరమఠం ప్రతినిధి సీఎస్.ఆర్.మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6 వేల నుంచి రూ.25 వేల వరకు ఆర్థిక సాయం అందించినట్టు తెలిపారు. అందరికీ కలిపి రూ.2 లక్షలు వితరణ చేశారు.



వేడుకల్లో సినీనటుడు సుమన్‌తో సత్యం శ్రీరంగం తదితరులు

ప్రజల కోర్కెలు నెరవేర్చే దుర్గామాత: హీరో సుమన్

ఫతేనగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా బేగంపేట డివిజన్ ప్రకాష్‌నగర్‌లో సీనియర్ నాయకుడు విశాల్ సూదం ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహన వేడుకలు ఘనంగా జరిగాయి. భూలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో సినీనటుడు సుమన్, కూకట్‌పల్లి టీపీసీసీ అధికార ప్రతిని సత్యం శ్రీరంగం కుటుంబసమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమున్ మాట్లాడుతూ.. ప్రజల కోరికలు అమ్మవారు నెరవేర్చుతారని తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. వేడుకల్లో టీఎంసీ చంద్రశేఖర్, శ్రీనివాసశాస్త్రీ, గంగాధర్, ఏ బ్లాక్ మహిళ అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు అరుణ్‌గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.



తెల్ల పావురాలను ఎగుర వేస్తున్న కేఎం ప్రతాప్, విశాల్‌గౌడ్

అమ్మవారి దీవెనలు ప్రజలు అందరిపైనా ఉండాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో విజయదశమి సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రావణ దహన కాండ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కేఎం ప్రతాప్, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేపీ విశాల్‌గౌడ్ హాజరయ్యారు. శాంతికి సూచనగా తెల్ల పావురాలను ఎగురవేశారు. రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు రామచందర్,సురేష్, స్వాతి రెడ్డి, విశాల్, ఉదయ్‌గౌడ్, విజయ్‌ప్రేమ్, ఫార్మసిస్ట్ వెంకట్‌రెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఆలిండియా షియా సివిల్ కౌన్సిల్ తెలంగాణ కార్యవర్గం

ఖైరతాబాద్: ఆలిండియా షియా సివిల్ కౌన్సిల్ తెలంగాణ విభాగానికి కొత్త కార్యవర్గం ఏర్పాటయ్యింది. ఆదివారం లక్డీకాపూల్‌లో జరిగిన సమావేశంలో ఆలిండియా అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా తెలంగాణకు కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ముస్తాక్ హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. హిదాయత్‌అలీమిర్జా మాట్లాడుతూ తెలంగాణలో షియాముస్లింలకు ఉన్నసమస్యలపై తమ కౌన్సిల్ పని చేస్తుందని తెలిపారు.





